విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

సామాన్యులకు అందుబాటులోకి బ్యాంకు సేవలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : సామాన్యులకు బ్యాంకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పంతో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ముందుకు వస్తుందని, బ్రాంచ్ మేనేజర్ అజయ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ కె శ్రీనివాసరావులు అన్నారు. శనివారం స్థానిక భాస్కరపురంలో బ్యాంక్ కమిటీ సభ్యులు మోదుమూడి రామారావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మా బ్యాంకు సేవలు ఉన్నాయని, అతి తక్కువ వడ్డీతో ఇళ్ల నిర్మాణం కొరకు రుణాలు అందజేస్తారని, అలాగే బంగారంపై కూడా అతి తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తారని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు రోజుకి వంద రూపాయలు చొప్పున మా బ్యాంకులో పొదుపు చేసుకుంటే మంచి వడ్డీ అందజేయడం జరుగుతుందన్నారు. పొదుపు చేసుకోవాలనుకునే వారికి కోసం మా బ్యాంకు సిబ్బంది మీ వద్దకు రావడం జరుగుతుందన్నారు. అలాగే ప్రమాద బీమా కూడా ఉంటుందని వారు వెల్లడించారు. మా బ్యాంకు ఏరోజుకారోజు అభివృద్ధి పథంలో నడుస్తుందని, నిరంతరం ప్రజలకు సేవ చేయటంలో అన్ని విధాలుగా ముందుంటుందని వారు తెలిపారు. మా బ్యాంకు ద్వారా రుణాలు పొందిన వారి వద్ద నుంచి అది తక్కువ వడ్డీ మాత్రమే వసూలు చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ సమావేశంలో

కమిటీ సభ్యులు దేవా భక్తుని నిర్మల, సీతారాం, సత్యం, మహిళలు ,పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో రెవెన్యూ సిబ్బంది విధులకు

విశాలాంధ్ర-కూచిపూడి : విశాఖపట్నం జిల్లా చినగదిలి రూరల్ తహసీల్దార్ రమణయ్య శుక్రవారం అర్ధరాత్రి హత్యకు గురైన సమాచారంతో శనివారం రెవెన్యూ సిబ్బంది మొవ్వ మండలంలో నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. రమణయ్య ను కొమ్మది చరణ్ క్యాస్టల్ అపార్ట్మెంట్ గేటు దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని. దీనిపై రాష్ట్ర రెవిన్యూ యూనియన్ ఇచ్చిన పిలుపుతో డీ.టీ.లు సిహెచ్ గోపాలరావు (రెగ్యులర్), కే. శ్రీనివాసరావు (రీ సర్వే), మండల సర్వేయర్ ఏ కిషోర్, ఆర్ ఐ ఈడే విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ శామ్యూల్, వీఆర్వోలు, వీఆర్ఏలుతోపాటు సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో తమ నిరసన వ్యక్తం చేస్తూ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి విధి నిర్వహణలో ప్రభుత్వఉద్యోగి పైన విధి ఆటంకములు, దాడులకు సంబంధించి దోషలపై కఠిన చర్యలు తీసుకోవడానికి చట్టం తీసుకురావాలని డిమాండ్ తో నినాదాలు చేశారు. అలాగే ప్రభుత్వం ఏ విధమైన నిర్లక్ష్యం చేయకుండా హత్యకు కారకులైన నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో 270 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అవురుపూడి సచివాలయంలో " జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2" వైద్య పరీక్షలు నిర్వహించారు. నిడుమోలు పీ.హెచ్.సి. పరిధిలోగల ఈ సచివాలయంలో అవురుపూడి, పాలంకిపాడు గ్రామాల నుంచి విచ్చేసిన 270 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరాలను డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ గీతాబాయి, పామర్రు శాసనసభ్యులు కైలేఅనిల్ కుమార్ పరిశీలించి వైద్య పరీక్షల పై రోగుల వద్ద నుంచిఆరా తీశారు. అలాగే సిబ్బంది ద్వారా పూర్తి వివరాలను సేకరించారుపి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ కే విజయ్ కుమార్ తోపాటు వైద్యులు డాక్టర్ కే వై విజయ్, డాక్టర్ కే ప్రసన్న సుందరి, వైద్య పరీక్షలు నిర్వహించగా ఆప్తాలజిస్ట్. కంటి వెలుగుపరీక్షలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివప్రసాద్, పీ.హెచ్.ఎన్. సుజాత, హెచ్.వి. విజయ్ కుమారి, సూపర్వైజర్ శివ శంకర్, 104 డిఇఓ కైలకోమలి, పీ.హెచ్.సి పరిధిలోని సచివాలయాల ఏఎన్ఎం, సి హెచ్ ఓ లు, ఆశ వర్కర్స్ తదితరులు సహకరించగా ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, సర్పంచ్ ఏనుగు ఝాన్సీ లక్ష్మి తదితరులు పర్యవేక్షించారు.

మేము సిద్ధం అంటున్న మహిళలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఎన్నికల శంఖారావంలో బాగంగా సీఎం జగన్ మోహనరెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరులో తలపెట్టిన సిద్ధం కార్యక్రమానికి శనివారం బంటుమిల్లి మండలం నుండి మహిళలు భారీగా తరలివెళ్లారు .పెడన నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఉప్పాల రమేష్ (రాము) నేతృత్వంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు వెలివెల చినబాబు, వైసిపి మండలపార్టీ అధ్యక్షులు స్నానం మహేష్‌ల సారథ్యంలో బంటుమిల్లి మండలం నుంచి 22 బస్సులు, 20 కారులలో దాదాపు 2500 మంది సిద్ధం కార్యక్రమానికి బయలుదేరివెళ్లారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, ఆర్టీసీ రిజినల్ చైర్మన్ మహేష్, వైసిపి సినియర్ నాయకులు మలిశెట్టి రాజబాబు, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పాలడుగు బాబురావు తదితరులు వెళ్లారు.

తహశీల్దార్‌కు వీడ్కోలు

విశాలాంధ్ర-కూచిపూడి : మరొక రెండు నెలల్లో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బదిలీ అయిన మొవ్వ మండల తహశీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ దంపతులకు మొవ్వలో ఏర్పాటు చేసిన అభినందన సభలో శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన కోనసీమ జిల్లాలోని అమలాపురంకు బదిలీ అయ్యారు. ఆయనను పూలదండలు,పుష్పగుచ్చాలు, శాలువాలు, జ్ఞాపికలతో అభినందించారు.

గ్రంథాలయానికి గ్రూప్ 2 పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : తహశీల్ధార్ ఎల్.వి.ఎస్ రామకృష్ణ ప్రథమ శ్రేణి గ్రంథాలయానికి గ్రూప్ 2 కు సంబంధించిన పుస్తకాలను ప్రథమశ్రేణి శాఖా గ్రంధాలయ అధికారి జె ప్రభుదాసుకు శనివారం అందచేశారు. గ్రంథాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బదిలీపై వెలుతున్న తహశీల్ధార్ రామకృష్ణకు దుసాలువా, పూలమాలతో చిరుసత్కారం నిర్వహించారు. ఈ సత్కార సభలో గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి : కమిషనర్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడతాని మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అయన విలేకర్లుతో మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం, ప్రజల సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజలు నేరుగా సమస్యలు తమ దృష్టికి తీసుకురావచ్చనన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పురపాలక సంఘ ఉద్యోగులు, పట్టణంలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పుష్పగుచ్చాలు అందజేశారు.

మత్స్యకారుల సీట్ల కేటాయింపు ముందుగానే తేల్చాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల ముందు మత్స్యకారుల సీట్ల కేటాయింపు ముందుగానే తేల్చాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. శనివారం ఆయన మత్స్య భవనంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 20 నుండి 30 అసెంబ్లీ, 4 పార్లమెంటు నియోజకవర్గాలలో సీట్లు గెలుపు, ఓటములను నిర్ణయించే మత్స్యకారులకు రాజకీయ పార్టీలు 2,3 అసెంబ్లీ సీట్లు కేటాయించి సరిపెట్టడం పట్ల నాగాంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రతిపాధికన సీట్లు కేటాయించి రాజకీయ ప్రాధాన్యత కల్పించే రాజకీయ పార్టీకే తాము మద్దతు ఇస్తామని అన్నారు. రాష్ట్ర జనాభాలో సుమారు 10 శాతంగా ఉన్న మత్స్యకారులకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లను ముందుగానే కేటాయించి తేల్చాలని అన్నారు.

జర్నలిస్టు మునినాథంకు నివాళులు

విశాలాంధ్ర-పెనమలూరు : అకాల మరణానికి గురైన సీనియర్ జర్నలిస్టు మందలపు మునినాథం(60) మృతదేహానికి శనివారం జర్నలిస్టులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. మునినాథం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోరంకి శ్మశాన వాటికలో పలువురు జర్నలిస్టులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. తొలుత పెనమలూరు సెంటర్‌లోని నివాస గృహం నుంచి అంతిమయాత్ర సాగింది. నివాళులర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టు, విజయవాడ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు నిమ్మరాజు చలపతిరావు టీ వీ నరసింహారావు, అక్బర్ పాషా, తిరుమల రావు, పి సత్యకుమార్, కే కిషోర్, వాసుదేవ్, శ్రీనివాస్, టిడిపి నేతలు మారుపూడి ధన కోటేశ్వరరావు, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, ఆర్టీఏ అధికారి ప్రవీణ్, ఎల్ఐసీ అధికారి ఈశ్వర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

రేపు నర్సింగ్ కళాశాల శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : మచిలీపట్నంనర్సింగ్ కళాశాల శంకుస్థాపన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల సందర్శించి శంకుస్థాపన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 5వ తేదీన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ వర్చువల్ విధానంలో నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి సాయంత్రం 4 గంటల సమయంలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. చక్కని ప్రణాళిక నిర్దిష్టమైన కార్యాచరణతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన అన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ కార్యక్రమం నిర్వహణకు అవసరమైన పలు సూచనలను చేశారు. విశాలమైన వేదిక ఏర్పాటుచేసి, ఆకట్టుకునే అలంకరణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమం వీడియో చిత్రీకరణ చేయాలని సూచించారు, అలాగే వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని వీక్షించేందుకు డిజిటల్ స్క్రీన్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఆదివారం ట్రయిల్ నిర్వహించాలన్నారు. కార్యక్రమం మధ్యలో ఒకవేళ విద్యుత్ అంతరాయం కలిగితే జెనరేటర్ అందుబాటులో ఉంచాలన్నారు. వేదికపై జ్యోతి ప్రజ్వలన అంశానికి సంబంధించి జాగ్రత్తలు వహించాలన్నారు. ఆహ్వానితులకు స్వాగత నృత్యం మన సాంప్రదాయాన్ని ప్రతిబింబింధించేలా ఉండాలన్నారు. ఆ ప్రదర్శన 5 నిమిషాల నిడివిలో చిన్నారులచే ప్రదర్శించబడేతే మరింత శోభగా ఉంటుందన్నారు. మన ప్రాంతంలో జీవం పోసుకొని అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన కూచిపూడి నాట్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వహణకు అవసరమైన సూచనలను చేశారు.ఈ సమావేశంలో కేంద్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ పరిశీలకులు ధీరజ్ కుమార్, మచిలీపట్నం ఆర్డీవో ఎం.వాణీ, నర్సింగ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వల్లీ, మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆశాలత, డిఎంఈ అధికారి డాక్టర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర- గన్నవరం : గొల్లనపల్లిలో పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత శాఖ కార్యదర్శి పై ఉందని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. శనివారం గొల్లనపల్లి గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ ప్రతి సభ్యుడు కేంద్ర రాష్ట్ర జరుగుతున్న పరిమాణాలు తెలుసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాముడిని జపం చేస్తుందని సీఎం సంక్షేమ పథకాల పేరిట దోపిడీ చేస్తున్నాడని ఆరోపించారు. సీపీఐ పేద ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. రాష్టంలో పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. రాష్టంలో రోడ్ల చారుడు మట్టి వేయలేని ప్రభుత్వం అని విమర్శించారు. రాష్టంలో ఒక్క పరిశ్రమలు తీసుకురాని సీఎం అన్నారు. రాబోయే ఎన్నికలలో పార్టీ ఆదేశాల ప్రకారం సభ్యుడు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయరావు, చాంగంటిపాటి వెంకటేశ్వరవు, శాఖ కార్యదర్శి పలగాని మధు, పార్టీ సభ్యులు వెంగళ్ల శివయ్య, వెంగళ్ల రంగారావు కె ప్రకాశం, వెంకటేశ్వరవు కట్టవరపు బెనర్జీ, పోతనబోయిన హనుమంతురావు, చాంగంటిపాటి భవాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : సీఎం జగన్ నిరుద్యోగులకు విడుదల చేసింది మెగా డీఎస్సీ కాదు, దగా డీఎస్సీ అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. శనివారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలు విలేకరులతో మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొత్త డ్రామాకు తెర తీసి నిరుద్యోగులను మరోసారి వంచించడానికి సిద్ధం అయ్యాడన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదిన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఈ ఐదు సంవత్సరాల్లో జగన్‌మోహన్‌రెడ్డి చేసింది ఏమీ లేదని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించిందని, నేడు జగన్‌మోహన్‌రెడ్డి కేవలం 6100 పోస్టులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్ మీడియట్ పరీక్షలు వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో జగన్‌రెడ్డి ఆడుకుంటున్నారని జగన్ సభ కోసం విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయడం దారుణం అన్నారు. విద్యార్థులకు జగన్‌రెడ్డి సైకో మామ గా తయారు అయ్యాడని వెంటనే మెగా డిఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాసం చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాంమోహన్‌రావు, మండల రాంమోహన్‌రావు, మేడికొండ విజయ్, పులిగడ్డ నాంచారయ్య, కొండవీటి గోవిందు, రేపల్లె మాధవరావు, కొండవీటి పాండు రంగారావు, రేపల్లె అంకినీడు, కౌతవరపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విజయ చిహ్నానికి ఇదే తొలిమెట్టు : హారిక

విశాలాంధ్ర-పెడన : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్సిపి జెండాను వేయడానికి ఈ సిద్ధం కార్యక్రమం తొలి మెట్టని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. శనివారం బస్టాండ్ ప్రాంగణంలో ఏలూరు జిల్లా దెందులూరులో సిద్ధం కార్యక్రమానికి బయలుదేరిన బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ అన్న చేసే సంక్షేమ పథకాలే మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి దోహద పడతాయి అన్నారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అందుకునే ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ, రూరల్ మండలం గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల నుంచి దాదాపు 4,000 మంది కార్యకర్తలు, అభిమానులు, గృహనిర్మాణ లబ్ధిదారులు, డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున చేరుకు న్నారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము ఆధ్వర్యంలో వీరికీ రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజాదరణతో వెళ్తున్నందుకు సంతోషంగా ఉందని రాము అన్నారు.

5న వెంకన్న హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మంటాడ గ్రామంలో వేంచేసియున్న అలివేలు మంగ పద్మావతి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వార్ల ఆలయంలోని హుండీ లో భక్తులు సమర్పించిన కానుకలు ఈ 5వ తేదీన(సోమవారం) ఉదయం పది గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సమక్షంలో లెక్కింపు జరుగుతుందని ఆసక్తి గల భక్తులు కానుకలు లెక్కింపు లో పాల్గొనవచ్చని ఇ.ఓ. మాధవీలత తెలిపారు.

రైతు సంఘం అధ్యక్షుడిని కలిసిన కాగిత

విశాలాంధ్ర-పెడన: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసి నారా చంద్రబాబునాయుడు ని మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయాలని పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ సీపీఐ పెడన నియోజవర్గ రైతు సంఘం అధ్యక్షులు బండి అరుణ్ ప్రసాద్‌ని కోరారు. నియోజకవర్గంలో ఉన్న రైతు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా బండి అరుణ్ ప్రసాద్ మాట్లాడుతూ నా మిత్రుడు దివంగత కాగిత వెంకటరావు కుమారుడు మా ఇంటికి రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన బదులిచ్చారు. తొలుత కృష్ణ ప్రసాద్ 16 వార్డులోని పార్టీ ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్, మైనార్టీ నాయకులు ఎండి హామీదుల్లా (గుజ్రాల్), అయూబ్ ఖాన్,ఎన్నికల్లో సమిష్టిగా కృషిచేసి పార్టీని ప్రగతి పథంలో నడిపించాలని సూచించారు. 16వ వార్డులో ఇటీవల గుండెపోటుతో గోపు శేషగిరిరావు సతీమణి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనారోగ్యంగా ఉన్న అబ్దుల్ ఖయ్యూం, రౌతుల రావమ్మ, కలసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.19వ వార్డులో ఇటీవల నారా చంద్రబాబు నాయుడు అరెస్టు తో గుండెపోటుకు గురై బైపాస్ సర్జరీ చేయించుకున్న పరసా. వెంకటరావు ని పరామర్శించి రానున్న రోజుల్లో కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానని కృష్ణ ప్రసాద్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు పరసా. సూర్యనారాయణ, 18 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ సేనాపతి అజయ్ కుమార్, 19వ వార్డు టిడిపి ఇన్చార్జ్, పరసా. జితేంద్ర, ఓణం గోపాల స్వామి, పరసా.లక్ష్మణ్ కుమార్ (జుజ్జుపండు) తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ భవన అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-గుడివాడ : భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అడుగుపెట్టిన ప్రాంతాన్ని అంబేద్కర్ భవనంగా రూపాంతరం చేయడానికి అనేక శ్రమలు పడ్డామని ఇప్పుడు ఈ భవనాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వివిధ పార్టీ నాయకులు, అన్ని వర్గల ప్రజలు సహకరించాలని ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు కోరారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ అంబేద్కర్ నడయాడిన భవనం పూర్తి స్థాయిలోకి అందుబాటులోకి రాలేదన్నారు. నూతన మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, కొత్తిబొమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ప్లేఓవర్ బిడ్జి ప్రారంభంలో కంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు.

కృష్ణ మృతి కార్మిక లోకానికి తీరని లోటు.

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ పంచాయతీ కార్యాలయంలో సుదీర్ఘకాలంపాటువాటర్ వర్కర్ గా కాంట్రాక్టు కార్మికునిగాపనిచేసిన తుమ్మల కృష్ణ (55) మరణం కార్మిక లోకానికే తీరంలోటని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడుకొడాలి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణ శుక్రవారం మృతి చెందగా గూడపాడు గ్రామంలో భౌతికాయాన్ని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్, పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా వేర్వేరుగా సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే సిపిఎం మండల కమిటీ నాయకులు శీలం నారాయణరావు, కొడాలి శ్రీనివాసరావు, సిఐటియు కార్యదర్శి కాకి రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు సందర్శించి నివాళులర్పించి అతని సేవలను కొనియాడారు.

బుసక తవ్వకాలను అడ్డుకున్న రైతులు

విశాలాంధ్ర-చల్లపల్లి : నడకుదురు రేవులో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న తవ్వకాలను రైతులు అడ్డుకున్నారు. రాత్రి సమయంలో తవ్వకాలు జరుగుతుండటంతో నడకుదురు, పురిటిగడ్డ, రాముడుపాలెం గ్రామాలకు చెందిన సుమారు 20 మంది రైతులు.. యువకులు శుక్రవారం రాత్రి తవ్వకాలు జరిగే ప్రదేశానికి వెళ్లారు. రాత్రి వేళల్లోతవ్వకాలు ఏమిటని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరపటానికి వీల్లేదనీ, పంట పొలాలకు దగ్గరగా తవ్వకాలు చేపట్టడం ద్వారా భూగర్భజలాలకు ముప్పు ఏర్పడుతుందనీ, తవ్వకాలు నిలుపుదల చేయాలని పట్టుపట్టారు. రేవులో ఏడు టిప్పటర్లు లోడై ఉండటంతో టిప్పర్లలో బుసకను రేవులోనే అన్లోడ్ చేయించారు. బుసక అన్లోడ్ చేసేందుకు తొలుత ఒప్పుకోనప్పటికీ రైతులు పట్టుబట్టడంతో ఎట్టకేలకు అన్లోడ్ చేసి టిప్పటర్లు వెళ్లిపోయాయి. రేవులో ఉన్న ప్రొక్లెయిన్ను వెళ్లిపోవాల్సిందిగా కోరగా, లారీలో వెళ్లాల్సి ఉందనీ.. ఉదయాన్నే తీసుకువెళతామని చెప్పిన డ్రైవర్ తవ్వకం జరిగే ప్రదేశం నుంచీ మిషన్ ను వెనక్కు తీసుకురావటంతో రైతులు తిరిగివచ్చేశారు. లేఅవుట్ పేరుతో బుసక విక్రయాలు లే అవుట్ పేరు చెప్పి బుసకను బయటకు విక్రయిస్తున్నారని రైతులు తెలిపారు. బుసక తవ్వకాలపై ప్రశ్నించగా పాగోలు జగనన్న లే అవుట్కు తోలుతున్నామని చెబుతున్నారనీ, లే అవుట్ కంటే ఎక్కువగా బయటకే తరలిస్తున్నారని ఆరోపించారు. తవ్వకాలను పరిశీలించిన టీడీపీ నేతలు నడకుదురు రేవులో బుసక తవ్వకాలు జరగటంతో టీడీపీ నేతలు మోర్ల రాంబాబు, పరుచూరి సురేష్ బాబు, కైతేపల్లి శ్రీనివాసరావు, పరిశే మౌళి, రాజులపాటి జగదీష్ల శనివారం మధ్యాహ్నం నడకుదురు రేవులోకి వెళ్లి తవ్వకాలు జరిపిన ప్రదేశాన్ని తరలించారు. అర్ధరాత్రి ఇవతలకు వచ్చేసిన ప్రొక్లెయిన్ తిరిగి బాటను సరిచేసుకుంటూ కనిపించేసరికి రైతులు, నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల భవిష్యత్తో చెలగాటం ఆడటం మంచిది కాదనీ, మరోసారి తవ్వకాలు చేపడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దీంతో డ్రైవర్లు అక్కడి నుంచీ వెళ్లిపోయారు.

బాబు పాలనతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ : కాగిత

విశాలాంధ్ర-కృత్తివెన్ను : చంద్రబాబు నాయుడు పరిపాలనతోనే రాష్ట్రంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని పెడన టిడిపి ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. శనివారం సీతనపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు - గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తూ ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ బాండ్లను పంపిణీ చేశారు. రాష్ట్రంలో నేడు అవినీతి అరాచక పరిపాలన జరుగుతుందని దీనికి త్వరలోనే ప్రజలు అంతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం , జనసేన పార్టీల కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు, నెక్కంటి విజయ భాస్కరరావు, నాగిడి చెన్నకేశవరావు, చేకూరు వెంకటరావు, కూనసాని శ్రీనివాసరావు, మోకా రామకృష్ణ, గరికిముక్కు సాల్మన్ రాజు, వలవల తాతాజీ, పాలపర్తి తాతాజీ, పాశం నాగమల్లేశ్వరరావు కూనసాని నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ హత్య.. ప్రభుత్వ హత్య

విశాలాంధ్ర-మచిలీపట్నం : రెవిన్యూ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని, విశాఖ జిల్లా రూరల్ తాసిల్దార్ సమబాల రమణయ్య దారుణ హత్య ప్రభుత్వ హత్య గానే భావించాలని కృష్ణ జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ అన్నారు. కేవలం చట్ట వ్యతిరేక చర్యలను ఎదుర్కొన్న తాసిల్దార్ ను బదిలీ చేయడంతో పాటు ఇంటి ముందే దారుణంగా చంపివేయడం జరిగిందని బాలాజీ అన్నారు. ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు.రమణయ్య కుటుంబానికి 5 కోట్ల రూపాయలు చెల్లించి కుటుంబానికి గెజిటెడ్ ర్యాంక్ పోస్ట్ ఉద్యోగాన్ని ముఖ్యమంత్రి ప్రకటించాలని బాలాజీ కోరారు. రాష్ట్రంలో మాఫియా గ్యాంగ్ పెరిగిపోయిందని, తన రెవెన్యూ పరిధిలో మాఫియాని ఎదుర్కొన్నందుకు తాసిల్దారును దారుణంగా హత్య చేశారని బాలాజీ అన్నారు.నీతి నిజాయితీగా పదవికి వన్నె తెచ్చేవిధంగా పనిచేస్తున్న తాసిల్దార్ రమణయ్య ను హత్య చేయడం దారుణమని బాలాజీ అన్నారు.ముద్దాయలు మరియు సూత్రదారులుని తక్షణమే అరెస్ట్ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లో కేసు విచారణ జరిపించి 302 ఐపిసి కింద ముద్దాయిలకు ఉరిశిక్ష విధించే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ శాఖ ఉద్యోగులు ఈ దురదృష్ట సంఘటనపై స్పందించాలని కుటుంబానికి అండగా నిలవాలని బాలాజీ పిలుపునిచ్చారు.జనసేన పార్టీ తరఫున రమణయ్య కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ఎమ్మెల్యే కొడాలి నానిని కలిసిన సివిల్ సెప్లై డీఎం

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)ను శనివారం కృష్ణాజిల్లా సివిల్ సప్లై నూతన డిఎం తోట వెంకట సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. కృష్ణాజిల్లా సివిల్ సప్లై డిఎం గా బాధ్యతలు చేపట్టిన తోట వెంకట సతీష్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నానిస్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎం సతీష్ తో ఎమ్మెల్యే నాని కొద్దిసేపు చర్చిచారు.

పంట నష్ట పరిహార ప్రతిపాదనలు పంపించాం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టం పరిహార ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని వ్యవసాయ శాఖాధికారి ఎస్.గణేష్ రెడ్డి తెలిపారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి కాసాని వేద సుప్రజ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది.సమావేశం పేవలంగా సాగింది.మండల స్థాయి అధికారులు బదిలీలు కొత్త వారు రాకపోవడం మరోక పక్క ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి "సిద్ధం...." దెందులూరు సభకు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు వెళ్ళటంతో ఇన్చార్జి అధికారుల తోనే సమావేశం మమ అనిపించారు.కాగ అధికారులు తమ శాఖ ల పనితీరును వివరించారు.ఈ కార్యక్రమంలో యంపిడిఓ కె.వెంకటేశ్వర రావు,కె.రాజు, డిప్యూటీ తహశీల్దార్ ఏసుపాదం, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి : ఎంపీడీవో శేషమాంబ

విశాలాంధ్ర-ఘంటసాల: జగనన్న లే అవుట్‌ను స్థానిక ఎంపీడీవో శేషమాంబ గృహ నిర్మాణ శాఖ ఎంఐ జి. సురేంద్రతో కలిసి పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. చాలా వరకు గృహ నిర్మాణాలు పూర్తయ్యాయని మిగతా వాళ్ళు కూడా త్వరగా పూర్తి చేసుకునేలా చేయాలని ఏ సురేంద్రకు ఆదేశించారు. నిర్మాణం పూర్తి కానీ వారు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఆమె లబ్ధిదారులకు సూచించారు. ఎంపీడీవో తో పాటు ఏవో కే శ్రీనివాస్ చంద్ తదితరులు పాల్గొన్నారు

ప్రకటన

నా క్లయింటు కృష్ణా జిల్లా గన్నవరం మండలం, చిన్న అవుటపల్లి వాస్తవ్యులు అయిన గరికి వెంకట రత్నం గారి కుమారుడు గరికి కృష్ణ బాబు నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు X9330323 నెంబర్ ను గల పాస్ పోర్ట్ కలిగియున్నారు. సదరు పాస్ పోర్ట్ నందు నా క్లయింటు భార్య పేరు గరికి షారోన్ రొసెలిన్ జ్యోతి బదులుగా గరికి షారోన్ అని తప్పుగా ప్రింట్ చేయబడినది. నా క్లయింటు భార్య పేరు ఆధార్ కార్డ్ (నెం.4602 4163 6839) లోను ఆమె పాస్ పోర్ట్ (నెం.Y6239246) లోను గరికి షారోన్ రొసెలిన్ జ్యోతి మాత్రమే వాస్తవమని యావన్మందికి తెలియజేయడమైనది.

ప్రదేశం: గన్నవరం
తేది :02-02-2024

ఇట్లు: సిహెచ్. అంజయ్య
న్యాయవాది/నోటరి
గన్నవరం, సెల్: 8985670762

CHANGE OF NAME

I, **SHAIK NAGEENA** (Old Name), W/o. **SHAIK ASIF**, Resident of Gafoor street, 17th ward, Vuyyuru, Krishna District, A.P, have changed my name from **SHAIK NAGEENA** (Old Name) to **SHAIK SAJIDHA** (New Name). Hereafter my name is known as **SHAIK SAJIDHA**.

రాజ్యాంగ హక్కుల్ని రక్షించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ : భారత దేశ రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులు పట్ల విద్యార్థి లోకానికి అవగాహన ఉండాలని, వాటిని పరిరక్షించుకోవాలని నాల్గవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి రాజారాం సూచించారు. స్వచ్ఛంద సేవా సంస్థ మానవత నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కేబీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలు హక్కుల పట్ల న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న రాజారాం మాట్లాడుతూ మనిషి పుట్టుక నుండి మరణం వరకు జీవితం ఒక పోరాటం అయిందన్నారు. విద్యా హక్కు చట్టం, లింగ నిర్ధారణ నిషేధ చట్టం, విద్యార్థులకు విద్య భోజన హక్కు, బాల్య వివాహ నిషేధ చట్టం, ఓటు హక్కు, సమాచార హక్కు చట్టం వంటివి బాలల కోసం ఉన్నాయని వివరించారు. మానవత సంస్థ ప్రాంతీయ అధ్యక్షులు చెరుకూరి బాబు మాట్లాడుతూ కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అనంటువంటి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని లక్ష్య సాధన కోసం అడుగులు ముందుకు వేయాలని అన్నారు. ప్రతిభా పరీక్షల్లో ఫలితాలు సాధించిన వారికి నగదు పురస్కారాలు అందజేశారు. దావులూరి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వేమూరు బాబురావు, యశోద, న్యాయవాది టటపగిడి రాము పాఠశాల ప్రధాన అధ్యాపకులు మున్నంగి సీతారెడ్డి అధ్యాపకులు వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

తహసీల్దార్ రమణయ్య హత్య దారుణం

ఏపీ రెవెన్యూ జేఏసీ చైర్మన్ దివాకర్ ఖండన

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: తహసీల్దార్ రమణయ్య హత్య దారుణమని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు జేఏసీ చైర్మన్ విఎస్ దివాకర్ తో పాటు నాయకులు ఎస్. వెంకటేశ్వరరావు, లక్ష్మీరెడ్డి, శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రమణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని, హత్యకు కారకులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా హత్యకు కారకులైన నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ రమణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అధిక భూ వివాదాలు ఉన్న మండలాల తహసీల్దార్లకు, రెవెన్యూ సిబ్బందికి ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగి పైన విధులకు, ఆటంకాలు, దాడులకు సంబంధించి, దోషులపై చర్యలు తీసుకునేందుకుగాను కఠినమైన చట్టం తీసుకు రావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆటోలకు ఒకే నెంబర్

విశాలాంధ్ర-నందిగామ: సామాన్య ప్రజల భద్రతే లక్ష్యంగా నందిగామ టౌన్ ఇన్‌స్పెక్టర్ జే.ఆర్.కే.హనీష్, ఆర్.ఎస్.ఐ.నరేష్, సిబ్బందితో కలిసి నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరిగే ఆటోలకు ఎన్యుమ రేషన్ ద్వారా నెంబర్లను కేటాయించారు. ఈ సందర్భంలో ఇన్‌స్పెక్టర్ హనీష్ మాట్లాడుతూ నందిగామ టౌన్ పరిధిలో తిరిగే ఆటోలు మరియు ఆటో డ్రైవర్ల పూర్తి వివరాలను సేకరించి వారికి ఒక నెంబర్ ను కేటాయించడం జరుగుతుంది. దీని వలన ఎవరైనా ప్రజలు ఆటో లో ప్రయాణం చేయు సమయంలో ఏదైనా వస్తువులను ఆటోలలో మరిచిపోయినా, నేరం జరిగినా లేదా ఏదైనా ప్రమాదం జరిగిన సదరు ఆటో యొక్క పూర్తి నెంబర్ గుర్తు పెట్టుకోలేని సందర్భంలో కేవలం ఆటోకి కేటాయించిన నెంబర్ చెప్పిన వెంటనే పోలీస్ వారివద్ద వున్న సమాచారంతో త్వరితగతిన సమస్యను పరిష్కరిచడం జరుగుతుంది.అంతే కాకుండా ఆటో డ్రైవర్లు కూడా వారి పూర్తి సమాచారం ప్రయాణికులకు తెలుస్తుందనే భావనతో జాగ్రత్తగా వ్యవహరిస్తారు.ప్రయాణికులు ఈ నెంబర్ ను గుర్తుపెట్టుకోవడం వలన త్వరితగతిన సమష్యను పరిష్కరిచడం జరుగుతుంది అని తెలియజేసినారు. ఇప్పటి వరకు సుమారు 600 ఆటోలకు నేంబర్లను కేటాయించడం జరిగింది. ఇంకా ఎవరైనా ఆటో డ్రైవర్లు ఎన్యుమరేషన్ చేయించు కోకుంటే వెంటనే రెండు రోజులలో వారి వివరాలను పోలీస్ స్టేషన్ నందు సమర్పించి నెంబర్ తీసుకోవాల్సిందిగా కోరడమైనది.త్వరలో నందిగామ పరిధిలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించు వారికి ట్రాఫిక్ రూల్స్ మరియు భద్రత్తలపై అవగాహన కల్పిస్తూ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ హరీష్ తో పాటు, ఆర్.ఎస్.ఐ. నరేష్, సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కంచికచర్ల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీసీపీ

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కంచికచర్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన విజయవాడ రూరల్ డిసిపి కంచి శ్రీనివాసరావు ఐపియస్ కంచికచర్ల పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి వాకబు చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖరరావు, కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

6 నుంచి భారత్ రంగ్ మహోత్సవ్

విశాలాంధ్ర-విజయవాడ : నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డీ) 23వ భారత్ రంగ్ మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 6 నుంచి 11వ తేది వరకు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నాటకాల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ మేనేజర్ ఎం.సుమన్ తెలిపారు. ఈ మేరకు స్థానిక తుమ్మలపల్లి కక్షేత్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ విదేశాల్లోని ప్రఖ్యాత నాటక దర్శకులు రూపొందించిన ఆరు నాటకాలను నగరంలో ప్రదర్శించటం జరుగుతుందన్నారు. నాటక రంగ ప్రేమికులు, కళాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోని విజయవంతం చేయాలని కోరారు. 6వ తేది న్యూఢిల్లీకి చెందిన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా రెపర్టరీ కంపెనీ వారిచే 'మై రి మె కా సె కహూ' అనే హిందీ నాటకం ఉంటుందన్నారు. 7వ తేది కర్నాటకకు చెందిన శ్రీ ఇడుగుంజీ మహాగణపతి యక్షగాన మండలి కెరెమనే వారిచే ' గదాయుద్ధ' అనే కన్నడ నాటకం, 8వ తేదిన మహారాష్ట్రకు మోనోలిత్ థియేటర్ గ్రూపు వారిచే 'ఎండ్ గేమ్' ప్రదర్శన. 9వ తేది బంగ్లాదేశ్ ఢాకాకు చెందిన బొట్టాల ఎ ఫెర్ఫార్మెన్స్ స్పేస్ వారిచే 'ఖోనా' అనే నాటకం, 10వ తేది మధ్యప్రదేశ్ భోపాల్‌కు చెందిన రంగ్ విధూషక్ వారిచే 'కహాన్ కబీర్' ప్రదర్శన ఉంటుందన్నారు. 11వ తేది కర్నాటక మైసూర్‌కు చెందిన ఇండియన్ థియేటర్ ఫౌండేషన్ వారిచే 'అయోధ కాండ' నాటకం ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు ఈ ప్రదర్శనలు ప్రారంభమవుతాయని వివరించారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్స్ బాలసుబ్రహ్మణ్యం, విక్రమ్, అరివలగన్ పాల్గొన్నారు. ఆన్‌లైన్‌లో వివేక్ ఇమ్మనేని, ప్రదీప్ కె.మహంతి పాల్గొని నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ప్రత్యేకతను వివరించారు.

డ్రైవర్లపై విజిలెన్స్ డీఎస్పి దురుసు ప్రవర్తన

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీం పట్నం నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ లో జన్కో సెక్యూరిటీ విజిలెన్స్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న మెహర్ బాబు కాంట్రాక్టు పద్ధతిలో కార్ డ్రైవర్ గా పనిచేస్తున్న ఇబ్రహీంపట్నం చెందిన చిన్ని పై దురుసుగా ప్రవర్తించారు. జెన్కోలో కాంట్రాక్టు పద్ధతిలో పె కారుకు డ్రైవర్ గా పనిచేస్తున్న చిన్ని అనే డ్రైవర్ తమ వాహన యజమాని సూచన నిమిత్తం గేట్ పాసు పై సంతకం నిమిత్తం డి.ఎస్.పి మెహర్ బాబు దగ్గరకు వెళ్లగా, గేట్ పాస్ లేకుండా లోపలకి ఎలా వచ్చావురా అంటూ డిఎస్పి చెప్పలేని భాషలో తిట్టారని నన్ను ఎందుకు తిట్టారని అడిగి నందుకు నాపై దాడి చేయడానికి ప్రయత్నించారని రివర్స్ కేసు పెట్టి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్కు పంపించారని డ్రైవర్ వాపోయారు. సహచర డ్రైవర్ల అందరి ఎదుట దూషించడం చేత కంపెనీలో పనిచేస్తున్న డ్రైవర్లు అందరూ తమ వాహనాలను నిలిపివేసి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నామని డ్రైవర్లు తెలిపారు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌చార్జి ఈఎస్‌గా చంద్రశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎన్టీఆర్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌చార్జి ఈఎస్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం వీ.చంద్రశేఖర్‌రెడ్డి స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీ రావును శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాని అందజేశారు. ప్రస్తుతం ఆయన ఏలూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్‌గా విదులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

కంచికచర్ల ఎంపీడీఓగా ఎ.దీప్తి.

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి గా ఎ.దీప్తి శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా తాడికొండ ఎంపీడీవో గా పని చేస్తూ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఏ. దీప్తి ఎంపీడీవో గా కంచికచర్ల వచ్చారు. ఎన్నికలు బదిలీల్లో భాగంగా తొలుత నరసరావుపేట ఎంపీడీవో ఎస్. వెంకటేశ్వరరావు గురువారం కంచికచర్ల ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా నుండి చందర్లపాడు ఎంపీడీవో గా బదిలీ అయిన దీప్తి, మోడిఫైడ్ ఆర్డర్స్ ద్వారా కంచికచర్ల ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవో పనిచేసిన కె. శిల్ప తెనాలి ఎంపీడీవో గా బదిలీ అయ్యారు. అదే వేదికపై ప్రముఖ రంగస్థల రచయిత డాక్టర్ దీర్ఘాసి విజయ భాస్కర్ కు శనగల కబీర్ దాస్ స్మారక పురస్కారం ప్రదానం జరిగింది. కందిమళ్ళ సాంబశివరావు, అనకాపల్లి నాయుడు తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆయనకు ప్రదానం చేశారు.

పాలకమండళ్ల నియామకానికి నోటిఫికేషన్

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తిరువూరు నియోజకవర్గంలోని రెండు దేవాలయాలకు సంబంధించిన ధర్మకర్తల మండలి పాలకవర్గాలకు నోటిఫికేషన్ ఇస్తున్నట్లు దేవాదాయశాఖ సహాయ కమీషనర్ కె.శాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గంపలగూడెం మండలం మేడూరు శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం, విస్సన్నపేటలోని గంగా పార్వతీ సమేత చంద్రశేఖరస్వామి దేవాలయం(శివాలయం)కు ఈ నియామకాలు చేపట్టనున్నామన్నారు. ఈ ప్రకటన వెలువడిన 20రోజుల్లోగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఆసక్తి గలవారు దేవాదాయశాఖ కార్యాలయంలో ఇతర వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

వీవోఏలు, వలంటీర్ల సేవలు విలువైనవి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : గ్రామాల్లో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్న వీవో ఏలు, వాలంటీర్ల సేవలు విలువైనవని విమలాభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు. జగ్గయ్యపేట పట్టణం నేషనల్ హైవే సమీపంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండల వీవోఏలు, వాలంటీర్లను విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఆయన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ విమలాభాను చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోఏలు, వాలంటీర్లు ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు వివిధ సేవలను అందిస్తున్నారని అన్నారు. ఇలాంటి వారిని సన్మానించడం సంతోషకరమని అన్నారు.

150 అడుగుల జాతీయ జెండా 'పేట' చరిత్రలో నిలుస్తుంది

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని 31 వ వార్డులో (నేషనల్ హైవే ప్రక్కన) అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 150 అడుగుల జాతీయ జెండా పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అతి త్వరలో మన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా, ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జగ్గయ్యపేటలో చరిత్రలో నిలిచిపోయే విధంగా జాతీయ జెండా ప్రారంభోత్సవ వేడుకను జరుపబోతున్నామని, ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి కాబడ్డాయని,పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రారంభోత్సవానికి జగ్గయ్యపేట పట్టణ ప్రజలందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, ఇంద్రకీలాద్రి అమ్మవారి దేవస్థానం బోర్డు మెంబర్ సంబూరు రవి, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు గింజుపల్లి కృష్ణ, వడేఘర్ సూర్య ప్రకాష్, మున్సిపల్ డి ఈ కోటేశ్వరరావు,ఎ ఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

13 నుండి విజయకీలాద్రి దివ్య క్షేత్రం బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తాడేపల్లిలోని విజయ కీలాద్రి ఏడవ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు చిన జీయర్ స్వామి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామని శ్రీ అహోబిల చిన జీయర్ స్వామిజి తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒకపక్క ఇంద్రకీలాద్రి కృష్ణానది ఒడ్డున విజయకేలాద్రి పై కొలువైన వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను 13వ తేదీ సుప్రభాత సేవతో ప్రాతఃకాల ఆరాధనతో ప్రారంభమవుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలు ప్రతిరోజు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ యాగశాలలో ద్వార తోరణం, ధ్వజ కుంభారాధన విశేష హోమములు నిర్వహిస్తామన్నారు. తిరుమలలో నిర్వహించిన విధంగా వాహన సేవలు నిర్వహిస్తామన్నారు. కావున భక్తులు నిజాయితీలాద్రి ఏడవ వార్షిక బ్రహ్మోత్సవాలను పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జీయర్ ఎడ్యుకేషన్ సభ్యులు శ్రీ వెంకటాద్రి యుగాలు,రఘు, జర్నలిస్టు చందన మధు తదితరులు పాల్గొన్నారు

నీరాజనాలు అందుకుంటున్న గుణదలమాత

విశాలాంధ్ర -విజయవాడ ఎడ్యుకేషన్ : దేవుని తల్లి అయిన మరియమాత ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది భక్తుల చేత నీరాజనాలు అందుకుంటుందని పూణే విద్యాభవన్ పిఠయంఠ రెక్టర్ రెవ. ఫాదర్ జ్యోతి మనోహర్ అన్నారు. గుణదల (లూరు) మాత నూరు వసంతాల మహోత్సవ నవదిన ప్రార్ధనలలో భాగంగా శనివారం సాయంత్రం జరిగిన నాలుగోవ రోజు జరిగిన నవదిన ప్రార్ధనలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు సందేశమిస్తూ గుణదలమాత పుణ్యక్షేత్రం దినాదినాభివృద్ధి చెంది నేడు 100 వసంతాల మహోత్సవాలకు సిద్ధం కావడం వెనుక ఎంతోమంది పీఠాధిపతులు, గురువులు చేసిన త్యాగాలు, కృషి ఫలితమే అందుకు నిదర్శనమన్నారు. మరియుతల్లి ఫ్రాన్సులో లూర్దుమాతగా, నాగపట్నంలో వేళాంకణీ మాతగా ఇంకా పలుప్రాంతాలలో ఆరోగ్యమాతగా, సాగర్మాతగా అనేక పేర్లతో భక్తులకు దర్శనమిచ్చిందని తెలిపారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ ముప్పల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు స్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే మహోత్సవాలు శతాబ్ది వేడుకలు కావటంతో అందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు పుణ్యక్షేత్ర ప్రధాన దేవాలయం నుండి ముఖ్యఅతిథి ఫాదర్ జ్యోతి మనోహర్తో కలిసి వికార్ జనరల్ ఫాదర్ యం. గాబ్రియేలు, మోన్సిన్యోర్ ఫాదర్ ముప్పల ప్రసాద్, రెక్టర్ యేలేటి విలియం జయరాజు స్వామి, ఎస్ఎస్సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్రాజు తదితర గురువులు "దివ్య సత్ప్రసాద మందనంతో" ప్రదర్శనగా భక్తులతో కలిసి కొండపైకి చేరుకున్నారు. అనంతరం "గురువులు సమిష్టిదివ్య పూజాబలి" సమర్పించారు. కానూరు, లబ్బీపేట తదితర విచారణల నుండి వచ్చిన వందలాది మంది భక్తులు వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యం సమకూర్చాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. దేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సందేశాత్మకంగా హాస్య నాటికల ప్రదర్శనలు



విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ముమ్మనేని సిద్ధార్థ కళా పీఠం సౌజన్యంతో నాలుగు రోజులు పాటు సిద్ధార్థ ఆడిటోరియంలో సుమధుర కళానికేతన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 26వ తెలుగు హాస్య నాటికల ప్రదర్శనలు, సుమధుర స్వర్ణోత్సవ వేడుకలలో మూడవరోజు శనివారం నాటి ప్రదర్శనలు సందేశాన్ని అందిస్తూ హాస్యాన్ని పండిస్తూ ప్రదర్శితమయ్యాయి. శనివారం నాటి నాలుగు ప్రదర్శనలలో ప్రథమ ప్రదర్శనగా న్యూ స్టార్ మోడ్రన్ థియేటర్స్(విజయవాడ) సమర్పణలో డాక్టర్ ఎం ఎస్ చౌదరి రచించి దర్శకత్వం వహించగా కపిరాజు నాటిక, ద్వితీయ ప్రదర్శనగా పండు క్రియేషన్స్ (కొప్పోలు) సమర్పణలో గోవిందరాజుల నాగేశ్వరరావు రచించగా బాలినేని నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన పక్కింటి మొగుడు నాటిక, తృతీయ ప్రదర్శనగా యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్(హైదరాబాద్) సమర్పణలో అక్కల తామేశ్వరయ్య రచించగా, వడ్డాది సత్యనారాయణ దర్శకత్వం వహించిన బూడిద నాటిక, చివరిగా భద్రం ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ(విశాఖపట్నం) సమర్పణలో ఎస్ డేవిడ్ రాజు రచించి దర్శకత్వం వహించిన కలిసుంటే నాటిక మంచి ఇతివృత్తాలతో హాస్య సుమ సౌరభాలను గుబాళింప చేస్తూ ప్రదర్శితమయ్యాయి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సుమధుర సంయుక్త నిర్వహణలో యువత-నాటక రంగ సృజనాత్మకత అంశంపై చర్చ జరిగింది. ఈ చర్చలో సినీ నటులు సుబ్బరాయ శర్మ, ఎస్.కె మిశ్రో, తులసి రామకృష్ణ, మల్లేశ్వరరావు, కత్తి శ్యాంప్రసాద్, లహరి, అమృతవర్షిణి, బోడి ఆంజనేయరాజు, మోహన రాంప్రసాద్, భాస్కరశర్మ తదితరులు పాల్గొన్నారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం సౌజన్యంతో రేడియో నాటకం పై చర్చ జరిగింది. వివిధ ఛానల్ లో వస్తున్న భాష, ఉచ్చారణ పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేయగా భాషపై మంచి పట్టు, అవగాహన, కంఠస్వరం బాగున్న వారిని ఆకాశవాణి ప్రోత్సహిస్తుందని తెలియజేయగా కళాకారులు హర్షాన్ని తెలిపారు. పర్యవేక్షణ పి విజయభాస్కర శర్మ చేయగా బోడి ఆంజనేయరాజు, శివరాం,కైలాసరావు తదితరులు నిర్వహణ చేశారు.

విజయవంతంగా 'ఆఫ్ సైట్ మాక్ డ్రిల్'

విశాలాంధ్ర-వీరులపాడు: హిందూస్తాన్ పెట్రోలియం కార్పొ రేషన్ లిమిటెడ్ మరియు గెయిల్ (ఇండియా) లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో జమ్మవరం గ్రామం, వీరుళ్ళ పాడు మండల పరిధిలోని హెచ్. పి. సి.ఎల్ , విజయవాడ-ధర్మపురి పైపులైను, విశాఖ- విజయవాడ- సికింద్రాబాద్ పైపులైను మరియు గెయిల్ విశాఖ- సికింద్రాబాద్ పైపులైను వద్ద సంయుక్తంగా ఎమర్జెన్సి రెస్పాన్స్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ ను అనుసరించి 'ఆఫ్ సైట్ మాక్ డ్రిల్'ను విజయవంతంగా నిర్వ హించారు. అత్యధికంగా మండే స్వభావం కలిగిన చమురు ఉత్పత్తులు లీకైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలు,ఒకవేళ అగ్నిప్రమాదం సంభవివించినప్పుడు అనుసరించాల్సిన పద్ధతులు గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రమాదం జరిగిన సందర్భాలలో ప్రజలను, రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల అధికారులను, సిబ్బందిను ఏవిధంగా అప్రమత్తం చెయ్యటం గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సూచనలు, సలహాలు ఇచ్చారు. పైపులైను సిబ్బంది, అగ్ని మాపక శాఖ అధికారులు, బి.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్ అధికారులు , పోలీస్, వైద్య శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతంగా లింబ్ సాల్వేజ్ శస్త్రచికిత్స

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవంతంగా విజయవాడలోని అంకాలజీ ఇన్‌సిట్యూట్ 60 ఏళ్ల పురుషుడిపై లింబ్ సాల్వేజ్ సర్జరీగా పిలువబడే అత్యంత క్లిష్టమైన ఫ్లాప్ రీకన్‌స్ట్రక్షన్‌తో భారీ కాన్సర్ కణితిని విజయవంతంగా తొలగించింది. రోగి ఎడమ భుజ, దిగువ మెడ ప్రాంతంలో అల్సెరోప్రొలిఫెరేటివ్ కణితి ని కలిగి ఉన్నాడు, అతనికి గతంలో అంటే, 2015లో ఆపరేషన్ జరిగింది. పునరావృత ప్రాణాంతక పెరిఫెరాల్ నెర్వ్ షీత్ ట్యూమర్‌తో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయింది. డాక్టర్ విజయ్ కోడూరు, డాక్టర్ శ్రీకాంత్ కె నేతృత్వంలోని నిష్ణాతులైన శస్త్ర చికిత్స బృందం సమగ్ర మైన రీతిలో శస్త్రచికిత్సా విధానాన్ని నిర్వహించింది. డాక్టర్ ఉమ, డాక్టర్ మృదులతో కూడిన అనస్థీషియా బృందం విజయవంతంగా మరియు సజావుగా శస్త్రచికిత్స జరగటం లో కీలక పాత్ర పోషించారు.

వత్సవాయి ఎంపీడీఓగా భరత్ రాజ్

విశాలాంధ్ర-వత్సవాయి : సాధారణ బదిలీల్లో భాగంగా మండల కేంద్రమైన వత్సవాయిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా భరత్ రాజ్ బాధ్యతలు చేపట్టారు మండల పరిషత్ అధ్యక్షురాలు కొలుసు రమాదేవి తిరుపతి రావు మర్యాదపూర్వకంగా కలిశారు... ఈ సందర్భంగా భరత్ రాజ్ మాట్లాడుతూ సహచర ఉద్యోగులు మండల ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

రామ్‌పిల్ల లక్ష్మణరావు వర్ధంతి

విశాలాంధ్ర-గంపలగూడెం : అయ్యప్ప మాల గురువర్యులు రాంపిళ్ల. లక్ష్మణరావు గురుస్వామి వారి ఎనిమిదో వర్ధంతి సందర్భంగా అయ్యప్ప బృందం చే గంపలగూడెం గాంధీ సెంటర్ నందు స్వామి అయ్యప్ప భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ గురు స్వాములు బాబురావు స్వామి, జనా స్వామి, హనుమంతరావు స్వామి, రామారావు స్వామి, నాగిరెడ్డి స్వామి, మురళి స్వామి ,భక్తులు, మాలధారులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వం అధికారంలో కొనసాగే అర్హత లేదు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నమ్మి అధికారం అప్పగిస్తే తన 5 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా నాశానం చేయటంతో పాటు దళిత,బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఇటువంటి వారికి రానున్న ఎన్నికల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్థాపించిన పార్టీ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) ప్రయత్నామ్యంగా నిలపబోతున్నామని రెండు తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి,జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వమించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి పాలను మించి పేదలకు అండగా ఉంటూ మంచి పరిపాలను చేస్తేఅని హామీ ఇవ్వటంతో గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేశామన్నారు.అధికారంలోకి వచ్చాక అందుకు భిన్నంగా పరిపాలన చేశారన్నారు.అంబేద్కర్ పార్టీ అయినా మా పార్టీ దళితులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు తమకు ముఖ్యం కాని ఈ ప్రభుత్వ హయాంలో దళిత మహిళలపై దాడులు,మానభంగాలు హత్యలు చేస్తున్నారన్నారు. మాస్క్ అడిగినందుకు దాక్టర్లు చంపారని, వైసిపి ఎమ్మెల్సీ డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసినా ఈ సీఎం పక్కన పెట్టుకొని తిరుగుతున్నారన్నారు.నవరత్నాల పేరుతో భారత రాజ్యాంగం హక్కులను కాలరాస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు పేద పిల్లలకు అందకుండ చేశారన్నారు.మధ్య నిషేధం చేసి ఆడపడుచులకు న్యాయం చేస్తా అన్నారు.అందుకు విరుద్ధంగా తెలంగాణలో మద్యం బాటిల్ రూ.50 ఉంటే ఇక్కడ రూ.200 అమ్ముతున్నారన్నారు. అనాటి ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తే నేడు సామాన్యుడి ఇల్లు కట్టుకోలేని పరిస్థితి లో ఉన్నాడని, ఇది రాక్షస ప్రభుత్వమని, రానున్న మా పేదల ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.అనంతరం పార్టీ జనరల్ సెక్రటరీగా షేక్ మస్తాన్ వలీ,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ షేక్ సుభాని, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్‌గా ఎర్నేని కిరణ్‌ను నియమిస్తూ పత్రాలు అందజేశారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం తెలుగుదేశం, జనసేన పార్టీల మిని మానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అవనిగడ్డ 3,6 వార్డులలో ఇంటింటికి పంపిణీ చేసి మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి 5 సంవత్సరాల పాలనలో వ్యవస్థను విధ్వంసం చేయడం తప్ప సాధించింది ఏదీ లేదని ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతున్న జగన్ రెడ్డిని బటన్ నొక్కి తరిమేసి అభివృద్ధి బంధావుడు చంద్రబాబుని గెలిపించుకోవాలని రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని పరిస్థితిలో ఆ పార్టీ నేతలు ఉన్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాన్ని వివరించారు. ఉచిత ఆర్‌టిసి ప్రయాణం, బిసి రక్షణ చట్టం, అన్నదాత, ఉచిత సిలెండర్లు, మహాశక్తితో ఇచ్చే ఆడబిడ్డ నిధి, చదువులకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీ నారాయణ, మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి బి కనకదుర్గ, మహిళా నేతలు యాసం లంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీఐజీ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ: జీఐజీ ఇంటర్ననేషనల్ స్కూల్ వార్షికోత్సవం శనివారం ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సీబీఎస్‌సీ రీజనల్ ఆఫీసర్ శేఖర్ చంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి ఈవెంట్స్ వల్లే విద్యార్థుల్లో ఒత్తిళ్లు దూరమవుతాయని చెప్పారు. యాజమాన్యం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం అన్నారు. ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది.. ఆ బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి... సమాజంలో "సరస్వతీపుత్రులు"గా తీర్చిదిద్ది.. కొందరిని "ప్రాణదాతలు"గా ఇంకొందరని "కళమ"తల్లి ముద్దుబిడ్డలుగా.. మరికొందరిని "ఇంజనీర్లుగా" తయారు చేయడమే కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి.. అటు కన్న తల్లిదండ్రుల ఆశలకు.. ఇటు దేశానికి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అసలు సిసలైన దేవాలయమే విద్యాలయం.. అలాంటి చదువులమ్మ "ఒడి"లో సరస్వతి పుత్రులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ... చదువులమ్మ "ఒడి"ని వదిలి వెళుతున్నామన్న బాధను "మది"లో దాచుకొని.. ఉన్నత చదువులకు వెళ్లే క్రమంలో ఓ "మెట్టు" దాటుతున్నామన్న ఆనందంలో.. స్నేహితుల మధ్యన గడిపిన తీపి జ్ఞాపకాలను పంచుకున్నమన్న క్షణాలను "గుర్తుకొస్తున్నాయ్"!.. అంటూ... మదిలో దాచుకున్న మధుర స్మృతులను తనివితీర పంచుకునే పండగే "వార్షికోత్సవ" మహోత్సవం!.. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా నృత్యాలు చేశారు.. వారిలో ఉన్న ప్రతిభను ప్రతి ఒక్కరు అందంగా కనబరిచారు. నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులని చిన్నతనం నుంచి ఏ రంగంలో ప్రతిభ ఉందో తల్లిదండ్రులు కూడా గుర్తించడంలో ముందు ఉండాలన్నారు. నేటి తరానికి సాంకేతిక విద్య ఎంత అవసరమని దీని వైపు యాజమాన్యాలు దృశ్య సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఐజీ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళితులపై కపటి ప్రేమ చూపుతున్న జగన్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం నా ఎస్సీలు,నా ఎస్టీలు అంటూ కపటి ప్రేమ చూపుతూ నిలువెత్తు మోసం చేస్తూన్నారని ఏపి ఏమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ ఆరోపించారు. శనివారం గాంధీనగర్‌లోని కందుకూరి కల్యాణమండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సబ్‌ప్లాన్ చట్టం అని దానికి కేటాయించే నిధులు ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే ఖర్చు పెట్టాలని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నా జగన్ ప్రభుత్వం మాత్రం అందుకు తిలోదాకాలు ఇచ్చి ఆ నిధులను నవ రత్నాలకు మల్లించి ఎస్సీ సంక్షేమాన్ని నిట్టనిలువునా ముంచిన ఏకైక ముఖ్యమంత్రి ఈ జగన్ మాత్రమే అని విమర్శించారు.ఎస్సీలకు మూడు కార్పోరేషనులు ఏర్పాటు చేసి ఐదేళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదు అసలు ఎస్సీ కార్పోరేషన్‌ను పూర్తిగా రద్దు చేశారా, చేస్తే రాష్ట్ర జిల్లా స్థాయిలో మూడు కార్పోరేషన్లను విడగొట్టి ఉద్యోగులను కేటాయించాలి కదా ఇవేమి చేయకుండా కేవలం ఎస్సీలను మభ్యపెట్టడానికే మూడు కార్పోరేషన్ల డ్రామా ఆడారని అని అగ్రహం వ్యక్తం చేశారు. ఎస్.ఎస్.ఎఫ్.డి, ఎన్.ఎస్.కె.ఎఫ్.డి, కేంద్ర పథకాలను ఆంధ్రరాష్ట్రంలో ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదని సబ్సిడి నిధులు ఇస్తాం, 70% ఇస్తాం అంటే రాష్ట్రం కేంద్రానికి ఎందుకు షూరిటి ఇవ్వలేదని నిలదీశారు.110 ఇన్నోవా కార్లకు నోటిఫికేషన్ జారి చేసి వాటిని ఎందుకు మంజూరు చేయలేదని ఆ నిధులు ఏం చేశారని ప్రశ్నించారు.కేంద్రం ఎస్సీ సభప్లాన్ నిధుల నుండి 20 కోట్ల రూపాయలను ఏ.పి లిడ్ క్యాప్ పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకి వృత్తి ద్వారా ఉపాది కల్పించమని కేటాయిస్తే ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు.మీ హయాంలో ఎస్సీ కాలనీలోనైనా ఒక్క సిమెంటు రోడ్డు వేశారా, ఒక్క కమ్యూనిటీ హాలు కట్టారా ఇప్పటికీ దళితులకు సన్మాశ వాటికలు లేవు ఇదేనా నా ఎస్సీ, నా ఎస్టీ అంటే జగన్ చూపే ప్రేమ దళితుల పట్ల కపట ప్రేమే అవుతుందన్నారు.తక్షణమే ఎస్సీల సమస్యలపై దృష్టి పెట్టకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కలపాల సురేష్, మల్లాది ప్రసాదరావు,ఆలేటి యేసు పాదం, పాలవాయి దాసు,యర్రంశెట్టి ప్రసాద్‌రెల్లి, చినబాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రదీప్ ఫార్మ్స్ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులకు కిట్స్ పంపిణీ

-క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: పిల్లలకు బాల్యం లో క్రీడలు చాలా ప్రాముఖ్యమైనవని ప్రదీప్ ఫార్మ్స్ అధినేత ప్రదీప్ అన్నారు. ప్రతి ఏటా తమ సంస్థ తరపున క్రీడా కారులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించటం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రదీప్ ఫార్మ్స్ వారి ఆధ్వర్యంలో శనివారం సింగ్ నగర్ లోని ఎమ్ బి వి కే స్టేడియం లో 25 మందికి పైగా క్రీడా కారులకు 50 వేల రూపాయలు విలువ చేసే హాకీ స్టిక్స్,జెర్సీ లతో పాటుగా వాళ్ళకి కావాల్సిన అన్ని రకాల క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ ఈ సందర్భంగా ఆ సంస్థ అధినేత ప్రదీప్ మాట్లాడుతూ పిల్లలకు బాల్యం లో క్రీడలు చాలా ప్రాముఖ్యమైనవని చెప్పారు. ఇ ఒక్కసారికి కాకుండా ప్రతి ఏటా తమ సంస్థ తరపున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా కోచ్ రాజశేఖర్ ను అభినందించారు. రాజశేఖర్ లాంటి కోచ్ లు అరుదుగా వుంటారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రదీప్ చిరు సత్కారం చేశారు.కార్యక్రమం లో తారక చక్రవర్తి, రాజీవ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి పిఎంజె జ్యువెల్స్ హాఫ్ శారీ అండ్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: పిఎంజె జ్యువెల్స్, విజయవాడలో బిగ్గెస్ట్ హాఫ్ శారీ అండ్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను ఫిబ్రవరి 5 నుండి ఫిబ్రవరి 7 వరకు బందర్ రోడ్ రోడ్‌లోని వివంత హోటల్‌లో నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవం 10,000ం హస్తకళలతో రూపొందించిన డిజైన్‌లను ప్రదర్శిస్తుందని హామీ ఇస్తుందన్నారు. ఇందులో మునుపెన్నడూ చూడని హాఫ్ చీర సెట్‌లు, మిరుమిట్లు గొలిపే వజ్రాలు, సంపన్నమైన బంగారంతో కూడిన క్లిష్టమైన వివాహ ఆభరణాలు ఉన్నాయన్నారు. సాంప్రదాయక దయ సమకాలీన గాంభీర్యం కలగలిసి ఆధునిక వధువును ఆకర్షించేలా రూపొందించబడిన సున్నితమైన హాఫ్ చీరల సేకరణపై ఎగ్జిబిషన్ యొక్క ప్రత్యేక ఆకర్షణ ఉంటుందన్నారు. మీరు పర్ఫెక్ట్ వెడ్డింగ్ సెట్, ప్రత్యేక సందర్భం కోసం స్టేట్‌మెంట్ పీస్ లేదా రోజువారీ లైట్ వేర్ క్రియేషన్స్ కోసం వెతుకుతున్నా, పిఎంజె జ్యువెల్స్‌లో ప్రతి ఒక్కరికీ ఏదో ఉందన్నారు. .

సిద్ధంతో జగన్ సత్తా చాటడం చూసి భయపడుతున్నారు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : జన బలమే గీటురాయిగా సామాజిక న్యాయమే అభిమతంగా ఎన్నికల సమరానికి సిద్ధం పేరుతో దూసుకుపోతున్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి లభిస్తున్న ప్రజాధారణ చేసి చంద్రబాబు-పవన్‌కళ్యాణ్‌లకు మతిపోతుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు నత్తా యోనా రాజు తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు జరిగే 2వ సిద్ధం సభకు నగరం నుండి పెద్దఎత్తున తరలివెళ్ళుతున్నారని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జన సందోహంలో టిడిపి,జనసేన పార్టీలు కొట్టుకుపోయి పక్క రాష్టానికి పారిపోతున్నారన్నారు. సీఎం జగన్ అంటే ప్రజలు-ప్రజలు అంటే జగన్ అనే విధంగా మొదటి సభ నిరూపించిందని 2వ సభలో అంతకు మించి ప్రజలు తరలివస్తున్నారన్నారు. వైసిపి నుండి ఇప్పటికే 100 స్థానాలు అభ్యర్థులను ప్రకటించి సిద్ధం అని సవాల్ చేశారు. టిడిపి,జనసేన అధినేతలు ఇంతవరకు అభ్యర్థులను కుడా ప్రకటించే సాహసం చేయకుండా తాము కుడా సిద్ధం అని చేప్పటానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు.ప్రజలందరూ ఇప్పటికే తాము జగన్‌తో ఉన్నారని నిరూపించారన్నారు.ఇప్పటికైన తొకమూడిచి ప్రజలను క్షమాపనలు కోరుకొవాలని లేకుంటే తరిమికొడతారన్నారు.జగన్ వైనాట్ 175 సాధించి మరలా ముఖ్యమంత్రి కావటం తథ్య: ఇది ఎవరు అపలేరన్న విషయం గుర్తు ఉంచుకొవాలన్నారు. మరొపక్క టిడిపి నుండి వైసిపి లోకి వచ్చిన ఏంపి కేశినేని నానిపై బుద్ద వెంకన్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో కనీసం వార్డు నెంబర్ గా గెలవ లేని వ్యక్తి బుద్దా వెంకన్న అని ఎద్దెవ చేశారు.ఏంపిగా నాని విజయవాడ పార్లమెంట్ పరిథిలో అభివృద్ధికి ఎంతో కృషి చేయటంతో పాటు టాటా వంటి సంస్థలను తీసుకువచ్చి గ్రామాల్లో మంచినీరు,వైద్యం వంటి ప్రధాన అవసరాలను ప్రజలకు అందించారన్నారు.పారిశ్రామిక వేత్తగా ఉండి ప్రత్యక్ష ఎన్నికల్లో రెండుసార్లు ఎంపీగా గెలిచి మూడోసారి అభ్యర్థి బరిలో ఉండి ఉమ్మడి కృష్ణాజిల్లాలో కొన్ని వందల గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేశారన్నారు.టిడిపి పార్టీ కోసం అనేక రకాలు నష్టపోయారని అయితే ప్రజలు మాత్రం కేశినేని నాని వెంటే ఉన్నారన్నారు.చంద్రబాబు మెప్పుపొంది తన సీటు కోసం నాని విమర్శించే స్థాయి మీకు లేదన్నారు.బుద్దా వెంకన్న దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది ఒకసారి గతం గుర్తు చేసుకోంటే ఆయన స్థాయి గురిగింజ కింద నల్లతనం చూడదంట పైన ఎరిపే కనబడుతుంది అన్నారు.ఇప్పటికైన అనుచిత వ్యాఖ్యలు మానుకొవాలని లేకుంటే తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

10 నిమిషాల్లో గెలాక్సీ ఎస్ 24 సిరీస్ ఫోన్ డెలివరీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన శాంసంగ్, ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ ఎస్24 సిరీస్‌ని అందించడానికి క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్ బ్లింకిట్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్లు ప్రకటించింది. ఢిల్లీ-ఎన్సీఆర్, బెంగళూరు, ముంబైలోని కస్టమర్‌లు గెలాక్సీ ఎస్24 అల్ట్రా, గెలాక్సీ ఎస్24 ప్లస్, గెలాక్సీ ఎస్24 స్మార్ట్‌ఫోన్‌లను బ్లింకిట్‌లో ఆర్డర్ చేసి, 10 నిమిషాలలోపు ఫోన్ డెలివరీ పొందవచ్చు.

విశాఖపట్నం నుంచి కౌలాలంపూర్‌కు ఎయిర్ ఏషియా విమాన సర్వీసులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విమానయాన రంగంలో ఎయిర్ ఏషియా అప్రతిహతంగా దూసుకుపోతోంది. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఎయిర్ ఏషియా, ఎప్పటికప్పుడు తన విస్తారమైన నెట్‌వర్క్‌ను భారతదేశం నుండి మలేషియాకు వ్యాపింప చేస్తూనే ఉంది. అందులో భాగంగా తాజాగా, విశాఖపట్నం నుంచి కౌలాలంపూర్‌కు తిరిగి విమానాలను ప్రారంభించినట్లు ప్రకటించింది. కౌలాలంపూర్ నుంచి విశాఖపట్నానికి డైరెక్ట్ ఫ్లైట్ సేవలు అందిస్తున్న ఏకైక విమానయాన సంస్థ ఎయిర్ ఏషియా కావడం విశేషం.

సిద్ధం సభకు తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆసీఫ్ నేతృత్వంలో సిద్ధం సభకు వైసీపీ శ్రేణులు తరలివెళ్లారు. శనివారం నియోజకవర్గంలో ఆయా ప్రాంతాల్లో ఆసీఫ్ బస్సులను జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి పార్టీలకు అతీతంగా కులమతభేదంగా సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి అమలుపరుస్తున్నారని అన్నారు. ఈ ప్రయోజనాలన్నీ వైసీపీ ప్రభుత్వం వల్లే సహకారం అవుతున్నాయని వేరే ప్రభుత్వ వస్తే అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయరని తెలిపారు. మరోచారిత్రిక విజయాన్ని అందుకునేందుకు అందరం సిద్ధంగా ఉన్నామన్నారు. దుష్టశక్తులపై అందరం యుద్ధానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇంత మంది తోడేళ్ల మధ్య జగన్ ఒంటరిగానే పోరాడుతున్నారనని చెప్పారు. కానీ కోట్ల మంది హృదయాల్లో జగన్ ఉన్నారని, ఆయన ఒంటరి వాడు కాదని, కోట్లాది మంది గుండెల్లో జగన్ ఉండటమే నిజం అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నగర నాయకులు పడాల చిన్న, ఎచ్చెర్ల మురళి, జిలానీ, సూరారెడ్డి, మండల శ్రీను, బాజీ బాబా, సరగడ శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఖాదర్, పైడాడ శ్రీను, రాజా, జోజీ, రాఘవ, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను స్వాగతం

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ మున్సిపల్ కమీషనర్‌గా పదవీబాధ్యతలను స్వీకరించిన బాలసుబ్రమణ్యంను శనివారం ఆయన ఛాంబర్‌లో గుడివాడ మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో షాపు అసోసియేసన్ అధ్యక్షులు నవోదయ శ్రీనివాస్, సభ్యులు సయ్యద్ గఫార్, కొత్త సుబ్బారావు, రాయపల్లి శ్రీనివాస్, తదితరలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు వైసీపీ సిద్ధం

- ప్రతి ఇంటిపై 15 రకాల పన్నుల భారం మోపిన జగన్
- పిల్లలకు చాక్లెట్ కూడా కొనివ్వలేని ప్రతి వాడు పశ్చిమ సీటు కావాలంటున్నారు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్రానికి సర్వనాశనం చేయడానికి వైసీపీ సిద్ధమవుతుందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోతిన వెంకట మహేష్ అన్నారు. శనివారం రాబోయే మన జనసేన, టీడీపీ ప్రభుత్వంలో కార్యక్రమంలో భాగంగా పంజాసెంటర్, పహాడీవీధిలో మహేష్ పర్యటించారు. ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ప్రజల్ని మోసం చేసి కల్లబొల్లి మాటలు చెబుతూ రాష్ట్ర భవిష్యత్తుని సర్వనాశం చేసి బంగాళాఖాతంలో కలిపేందుకు వైసీపీ సిద్ధమైందన్నారు. పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ ప్రతి ఇంటిపై 15 రకాల పన్నుల వేసి జగన్ మోసం చేశారన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో కొంతమంది నాయకులు వ్యక్తిగత స్వార్ధ రాజకీయా ప్రయోజనాల కోసం కులాన్ని మతాన్ని అడ్డు పెట్టుకొని మాట్లాడుతున్నారన్నారు. మరికొందరైతే చాక్లెట్ కూడా కొనివ్వలేని ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే సీటు కావాలంటున్నారు. మతపరంగా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. 2019లో జలీల్‌ఖాన్ కుమార్తెకు టీక్కెట్ ఇస్తే అప్పుడు ఎందుకు ఆత్మహత్యకు పాల్పడలేదని, ఇప్పుడు తాన కోసం ప్రజలు ఆత్మహత్య చేసుకోవా అని ప్రశ్నించారు. ప్రజలు అంతా అమాయకులు కాదని ప్రతి విషయం ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ దుర్గాపురం కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి బలరామ్ నేతృత్వంలో వైసీపీ శ్రేణులు సిద్ధం సభకు సమయాతమయ్యారు. దెందులూరు లో జరిగే సభకు నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి బలరామ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అర్హులకు అందజేసి, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఫ్యాషన్ వరల్డ్‌లో ఏడబ్ల్యూ24 పురుషుల కలెక్షన్

విశాలాంధ్ర-విజయవాడ: : ఇంటెగ్రిటీ, యువతను లక్ష్యంగా చేసుకున్న పురుషుల ఫ్యాషన్ బ్రాండ్, ముంబై ఫ్యాషన్ వరల్డ్ 6వ ఎడిషన్‌లో తన ఆటమ్-వింటర్ 2024 సేకరణను ప్రదర్శించింది. కేకేసీఎల్ అతిపెద్ద తయారీ సౌకర్యం నుండి వచ్చిన, ఏడబ్ల్యూ24 సేకరణ వివిధ బట్టలు, లేయర్‌లు, అల్లికలను సృజనాత్మకంగా ప్రదర్శిస్తుంది. పురుషుల ఫ్యాషన్‌కు తాజా, ఉత్సాహభరితమైన దృక్పథాన్ని తీసుకువస్తుంది. తాజా ఫ్యాషన్ ట్రెండ్‌లను ప్రీమియం నాణ్యతతో కలిపి, సరసమైన ధరల శ్రేణిలో అందించబడిన సేకరణకు వాణిజ్య భాగస్వాముల నుండి అత్యంత సానుకూల స్పందన లభించింది. సమకాలీన యువత నుండి ప్రేరణ పొందిన ఏడబ్ల్యూ24 సేకరణలో అర్బన్ కార్గోస్, వాష్డ్ డెనిమ్స్, ట్రూకలర్, ట్రిప్పింగ్ షర్ట్‌లు, ఐపాకెట్ జీన్స్ వంటి వినూత్న సేకరణలలో విభిన్నమైన తాజా దుస్తులు ఉన్నాయి.

సిద్ధార్థ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడలోని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లలో పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కంచర్ల సుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆడియో టెక్నీషియన్-1, రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్-1, స్పీచ్ థెరపిస్ట్- 2, సి-ఆర్మ్ టెక్నీషియన్-2, ఓటి టెక్నీషియన్-5, ఈఈజీ టెక్నీషియన్-2, డయాలసిస్ టెక్నీషియన్- 2, జనరల్ డ్యూటీ అటెండెంట్- 17, సిటీ టెక్నీషియన్-3, క్లినికల్ ఫార్మసిస్ట్-1, స్టోర్ కీపర్ కం క్లర్క్-3, ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్ లీ- 6, మేల్ నర్సింగ్ ఆర్డర్ లీ-3, అటెండర్స్-3 మొత్తం 50 పోస్టులకు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలకు దరఖాస్తులు కోరుతున్నట్ల తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://www.smcvja.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని ప్రిన్సిపల్ సుధాకర్ ఆ ప్రకటనలో తెలిపారు.

నేడు కంటి క్యాన్సర్ పై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ: ఈ నెల 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో కంటి క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి స్పెషలిస్ట్, క్యాంపస్ హెడ్ డాక్టర్ అనసూయ గంగూలి కపూర్ వెల్లడించారు. మూడు ఏళ్ల లోపు పిల్లలలో సంభవించే రెటో నోబ్లాస్టోమా కంటి క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రెటో నోబ్లాస్టోమా కంటి క్యాన్సర్ అత్యంత ప్రాణాంతకమైనదని, పిల్లల దృష్టికి ప్రమాదం కలిగిస్తుందన్నారు. పిల్లల కంటిలో తెల్లని ప్రతిబింబం కంటి క్యాన్సర్‌కు సంకేతం కావచ్చునని, అటువంటి పరిస్థితి కనిపిస్తే వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదిం చాలన్నారు. వీలైనంత త్వరగా దీనికి చికిత్స చేయటం కీలకమైనదన్నారు. ఈ కంటి క్యాన్సర్ గురించి అవగాహన తక్కువ కావటం వలన భారతదేశంలో పిల్లలలో ఏటా 1500 కొత్త కేసులు బయట పడుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయన్నారు. ఈ క్యాన్సర్ కేసులలో అధిక భాగం చివరి దశలో గుర్తించటం, సకాలంలో సరియైన చికిత్స అందించక పోవటం కారణంగా 50 శాతం యువత ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు.

మిక్‌లో ముగిసిన అధ్యాపక శిక్షణ

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మిక్ కళాశాల సి ఎస్ ఈ విభాగం ఆధ్వర్యం లో ఏఐసిటిఈ,ఏటిఏఎల్ గుర్తింపు పొందిన అధ్యాపక శిక్షణ శిబిరం శనివారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరం అడ్వాన్స్ సైబర్ సెక్యూరిటీ అను అంశంపై సోమవారం మొదలై వారం రోజుల పాటు ప్రముఖ అంతర్జాతీయ యడ్యూటెక్ సంస్థ, ఎడ్యూ స్కిల్స్ వారి సహకారంతో కొనసాగినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 30 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రారంభ సభలో ఏఐసిటిఈ సలహాదారు డాక్టర్ రమేష్ ఉన్ని కృష్ణన్,ఎడ్యూస్కిల్స్ సీఈవో, వ్యవస్థాపకుడు శుభజిత్ జగదేవ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీ కిరణ్, సిఎస్ ఈ విభాగం అధిపతి డాక్టర్ దేవర శెట్టి ప్రసాద్, వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎడ్యూస్కిల్స్ అసోసియేట్ డైరెక్టర్ బిబేక్ రంజన్ పర్మానిక్ పాల్గొని అధ్యాపకులకు సర్టిఫికేట్ లు జారీ చేశారు.

'ఇంటర్ విద్యార్థులకు పర్యావరణ విద్య'పై పరీక్ష 23కు వాయిదా.

విశాలాంధ్ర-కూచిపూడి : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులుమూడవ తారీకు నిర్వహించాల్సిన పర్యావరణ విద్యపై పరీక్ష ఈనెల 23వ తారీకు వాయిదా వేస్తూ విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు ప్రసాదశాస్త్రితెలిపారు. ఈ కళాశాలలో మొదటి సంవత్సరం పరీక్షకు జనరల్ మరియు వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు 162 మంది హాజరవుతున్నారని వివరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శనివారం ఏలూరు జిల్లా పర్యటన సందర్భంగా ఆ జిల్లాలో పరీక్ష నిర్వహించ(లే)కపోవడంతో రాష్ట్రస్థాయిలో విద్యాశాఖ తెలియవచ్చింది..

సిద్ధం సభకు వెళ్లిన నేతలు కార్యకర్తలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఏలూరు జిల్లా దెందులూరు లో శనివారం నిర్వహించిన ముఖ్యమంత్రి సభ"సిద్ధం"కు పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ నాయకత్వనఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులలో స్థానిక నాయకుల పర్యవేక్షణలో ఆ సభకు హాజరైనారు. సచివాలయానికి బస్సు చొప్పున 16 సచివాలయాలనుంచి ముఖ్యమంత్రి సభా కార్యక్రమంలో పాల్గొనటానికి మహిళలతో సహా వెళ్ళటం గమనారం.!.

సిద్ధం సభకు తరలిన జనం

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్రంలో త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరు జిల్లాలకు కలిపి ఏలూరు జిల్లాలో దెందులూరు నియోజకవర్గం లో సిద్ధం సభ నిర్వహిస్తున్నందున పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని పెదపారుపూడి మండలం నుంచి ఎంపీపీ గోగం సురేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, ఆధ్వర్యంలో 9 బస్సులలో, కారులలో పార్టీ కార్యకర్తలు శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని వెంట్రప్రగడ గ్రామం నుంచి పామర్రు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్ ఆధ్వర్యంలో బస్సులను పంపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ హత్యపై తీవ్ర నిరసన తెలిపిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: విశాఖ జిల్లా తహశీల్దార్ సనపల రమణయ్య హత్య రాష్ట్రంలోని రెవెన్యూ యంత్రాంగాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది.ఎన్నికల బదిలీలలో భాగంగా విధుల్లో చేరిన రోజే అతి దారుణ హత్యకు గురవ్వడం ఎంతో బాధాకరమైన విషయమని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయాల సిబ్బంది అన్నారు. ఈ సంఘటనపై స్పందిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి తమ నిరసన తెలిపారు.ఒక మండల మేజిస్ట్రేట్ అధికారికే రక్షణ లేకుండా పోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మిగిలిన ఉద్యోగులు విధులు నిర్వర్తించలేని దయనీయ పరిస్థితిని నెలకొన్నది తెలిపారు.అలాగే మరణించిన రమణయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడాలని మరియు నిందితులను త్వరగా అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ సిహెచ్ కనకదుర్గ, ఆర్ ఐ షకీలా బేగం, మండల సర్వేయర్ రామకృష్ణ, వీఆర్వోలు,గ్రామ సచివాలయ సర్వేయర్లు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడుదాం అంధ్ర టోర్నీ విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-గుడివాడ : ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌లో బాలుర, బాలికల పోటీల్లో నియోజకవర్గ విన్నర్స్‌లకు మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రహ్మణం, అసిసెంట్టు కమిషనర్ టీ.వి.కృష్ణారావులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వానపాములలో పింఛన్లు పరిశీలన

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వానపాముల గ్రామ సచివాలయ పరిధిలోని డి ఆర్ డి ఏ, వైఎస్ఆర్ క్రాంతి పథకాలకు సంబంధించి 2020 - 2021 నుండి 2022 - 2023 వరకు పింఛన్లు ఏ విధంగా అమలవుతున్నాయని వెరిఫికేషన్ చేయుటకు నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రాం న్యూఢిల్లీ టీం అర్హతలు ఉన్న లబ్దిదారులను పింఛన్లు ఎంత అందుతున్నాయోనని శనివారం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ కోసం పరీక్ష వాయిదా దారుణం : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : ముఖ్యమంత్రి రాజకీయ బహిరంగ సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్షను వాయిదా వేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకోవడం దారుణం అని టిడిపి గన్నవరం ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆరోపించారు. శనివారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ మీ రాజకీయ సభలకు పాఠశాలలు సెలవు ప్రకటించటం ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్ధమవుతుందన్నారు. టిడిపి హయాంలో ఐటి హబ్ గాఉన్న రాష్టం ఇపుడు గంజాయి హబ్ గా మారిందని అన్నారు. రాష్టంలో టిడిపి. ప్రభుత్వం వస్తుందని నిరుద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.